

# నవభూమి నల్లగొండ

అనుబంధం

02 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

## రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల

# బహిష్కరణ



**రామగిరి, నవభూమి** : తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ అధ్యక్షుడు, నీలగిరి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి దశలవారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి, 23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో పరీక్షల బహిష్కరణ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు గత నాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయానికి యాజమాన్యాలు సిద్ధమైనట్లు వెల్లడించారు. విద్యార్థుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా నాలుగేళ్లుగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. దీంతో అధ్యాపకుల జీతాలు,




భవనాల రెట్లు, కరెంట్ బిల్లులు, మున్సిపల్ ట్యాక్సులు, యూనివర్సిటీ వివిధ ఫీజులను అప్పులు చేసి చెల్లించినట్లు తెలిపారు. ఇప్పటికే లక్షల రూపాయల అప్పులు అయ్యాయని, ఇక అప్పుచేసి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతోనే చేసేదేమి లేక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.ఆరు నెలలుగా వేతనాలు లేవు నల్లగొండ ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంజీయూ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, మాజీ ఓఎస్డీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని కలిసి అధ్యాపకులు తమ గోడు వెలిబుచ్చారు. వేతనాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుక్క సైదులు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను, అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అధ్యాపకులు ఉన్నారు.

## సన్న బియ్యం పథకం

# పేదలకు వరం

◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి




**కోదాడ ఏప్రిల్ 1(నవభూమి ప్రతినిధి)** సన్న బియ్యం పథకం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరం రామలక్ష్మి పురం ఎర్రవరం బిక్కియ తండా పవర్ రాయి తొగర్రాయి డిఖ్యాతండ డిఖ్యా తండా బిఖ్యా తండా దొరకుంటా గ్రామాలలో రేషన్ దుకాణాలలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. గతంలో దొడ్డు రకం బియ్యాన్ని తినలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్నబియ్యం పథకాన్ని అమలు చేసింది అని తెలిపారు. దేశంలో ఎక్కడ ఈ పథకం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, సీనియర్ నాయకులు అమర్నేని వెంకటేశ్వరరావు, సులోచన రావు, మాజీ సర్పంచ్తు బానోతు అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మాత అరవింద

# 53వ వార్షికోత్సవ వేడుకలు



## సన్నబియ్యం పంపిణీ..



**గరిడేపల్లి నవభూమి** కల్మలచేరువు గ్రామ%శీ%లోని రేషన్ షాప్-1 మరియు 2 లో ,ఈ రోజు సన్నబియ్యాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్ డా.సురేష్ కుమార్,లబ్దిదారులకు అందజేశారు...తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ సన్నబియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్,గరిడేపల్లి మండల మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మూలగుండ్ల సైదిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్లు ప్రేమ్ కుమార్,గుండ్ల అనిల్ రెడ్డి,హుజుర్ నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల సత్యనారాయ రెడ్డి, బొల్లగాని సైదులు,నాగేష్,సైదులు,సతీష్,గిరి,గోపి,సైదులు,శంకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయనిగూడెం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

**గరిడేపల్లి-నవభూమి:** రాయినిగూడెం గ్రామంలో మన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈరోజు మన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డీలర్ గుండు గురవయ్య దగ్గర ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు శంబయ్య మాజీ సర్పంచులు అమరారపు ప్రమీల ప్రసాద్ కడప దేవదానం నీటి సంగం చైర్మన్ వాడపల్లి నరసయ్యగ్రామ యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అమరారపు కర్ణాకర్ అమరారపు బాబు గుండు సతీష్ గుండు ప్రవీణ్ గుండు సాయి కల్వకుంట్ల వెంకటరత్నం పిట్ట మైసయ్య మేకపోతుల రాంబాబు బెక్కం అశోక్ గుండు సైదులు మేకపోతుల వీరబాబు గుండు రవి గుండు అజయ్ గుండు మట్టయ్య కోలఎల్లయ్య గుండు గోపీ గుండు అంజి వెంకన్న గుండు లక్ష్మి కోల అంజమ్మ గుండు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



# సంక్షేమ బోర్డు పరిరక్షణే మన ధ్యేయం

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

**గరిడేపల్లి నవభూమి** భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి మండలం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని దిడ్డిసత్యనారాయణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన లిఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావులి మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు భవన నిర్మాణ



కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని సహజ మరణాన్ని ఐదు లక్షల వరకు పెంచాలని పెళ్లి కానుక 30 వేల నుండి 50 వేలకు పెంచాలని డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మహాసభకు ఎడవల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపుర సుధాకర్ రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్ నాయకులు రమేష్ మస్తాన్ రవి తదితరులు పాల్గొనగా మహాసభ అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## హెచ్సియు భూముల విక్రయం

# ఆపేవరకు పోరాటం

- జిల్లా వ్యాప్తంగా అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేధావులు ఖండించాలి
- ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా






**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 1** నల్గొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కుర్ర సైదానాయక్, మరో ఏడుగురిని పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకంపై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గమన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈ దేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని చెబుతున్న మేధావుల మాటలు నీటి మటలుగా మారుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ మంత్రులులు గుర్తుపెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మీ తాటాకు చప్పులకు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అదరదు బెదరదని కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు గద్దె దిగడం ఖాయమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపేయాలని, నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేధావులు ఖండించాలని అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో గతంలోలా ముందస్తు అరెస్టులేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని ప్రశ్నించారు. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించొద్దని సర్క్యులర్ విడుదల చేయడం, ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.అరెస్టయిన వాళ్లు ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు ఆనంద్ రవి, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి నుమన్ బిస్మిల్లా అరెస్టు చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 01** బాధిత కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవీందర్ అన్నారు.మండలంలోని దంతూరు గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన సిద్ధమని మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 34 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చెక్కుని గ్రామ శాఖ అధ్యక్షుడు వారి కుటుంబానికి అందించారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్, నాయకులు మాకోలు శ్రీనివాస్ యాదవ్, చంద్రయ్య గోరుకంటి సాయి కుమార్, బాలయ్య నరసమ్మ శ్రీశైలం



,అనిల్ ,గోపాల్ ,శివ, పవన్, తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన సుందరి నాగేశ్వరరావు

## మన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు



**గరిడేపల్లి నవభూమి:** మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గడ్డిపల్లిలో సన్నబియ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు%టంఎం% చైర్మన్ గంట సుధాకర్ రెడ్డి డీలర్ పన్నెపంగు ఉష దగ్గర ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు

# దామరచర్ల రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించాలి

## దామరచర్ల ప్రజలు




**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 1:-** గతంలో దామరచర్లకు రైల్వే స్టేషన్ ఉందనీ రైళ్లు ఆగేవని స్టేషన్ ను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఒక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్వార్థ ప్రయోజనం వలన దామరచర్లకు రైల్వే స్టేషన్ లేకుండా పోయిందని ఇక్కడ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, మండలంలో ఉన్న ప్రజలందరూ హైదరాబాద్ కు పోవాలంటే మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న విష్ణుపురం రైల్వే స్టేషన్ కు పోవాల్సి వస్తుంది ఆ ప్రాంతంలో కనీసం రోడ్డు కూడా బాగాలేదనీ కనీసం రాత్రిపూట కనీస వీధిలైట్లు కూడా లేవని రాత్రిపూట అక్కడ నుంచి ప్రజలు మహిళలు చిన్నపిల్లలు ఎత్తుకొని నడుచుకుంటూ రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత ప్రజల కోసం దామరచర్ల నుండి హైదరాబాద్ పోయే రెండు. మూడు రైళ్లు ఆగే విధంగా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని దామరచర్ల మండల ప్రజల పక్షాన మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ఎందుకంటే ఇక్కడి నుండి డబల్ లైన్ వస్తుందని ఈసారైనా సమస్యను పరిష్కారం చేయాలని ప్రయాణికుడు కొండారపు పూర్ణచంద్రనాయుడు కోరారు.ల

# సిపిఎం పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైనది కాదు

**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైనది కాదని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్ అన్నారు . సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూమి నీ రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని చూస్తున్నదని దీనికి సిపిఎం పార్టీ వ్యతిరేకమని యాకోబు అన్నారు వెంటనే యూనివర్సిటీకి సంబంధించిన భూములను వేలంపాట నిలిపి వేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో యూనివర్సిటీ అనేక మందులతో కొత్త టెక్నాలజీ తో ముందుకు పోవలసిన అవసరం ఉందని యూనివర్సిటీలో భూములను వేయడం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదులు మండల కమిటీ సభ్యులు దోసపాటి వీక్షం బి శ్రీనివాస్ డి సుధాకర్ పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాస్ పథకానికి ఈ నెల

# 14లోపు దరఖాస్తు చేసుకోవాలి

## ఎంపిడీఓ శేషగిరిశర్మ



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 1:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారనీ. రాజీవ్ యువ వికాసం - 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ ఏం.శేషగిరిశర్మ మంగళవారం విలేఖరులకు తెలిపారు. సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు.రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ,రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం, రూ.2 లక్షల నుండి 4 లక్షల రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం దరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పించాలని కోరారు.

# శ్రీ మాత అరవింద 53వ వార్షికోత్సవ వేడుకలు

**గరిడేపల్లి నవభూమి** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో శ్రీ మాత అరవింద ధ్యాన మందిర 53వ వార్షికోత్సవ వేడుకలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి . ధ్యాన మందిరం ఉత్సవ కమిటీ చైర్మన్ సుందరి నాగేశ్వరరావు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈరోజు నుంచి నాలుగు రోజులపాటు ధ్యాన మందిర వేడుకలు భక్తిశ్రద్ధలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు ముఖ్యంగా కబడ్డీ పోటీలు. కోలాటాలు భజనలు మరియు వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయి ధ్యాన మందిరం ఉత్సవ కమిటీ శాశ్వత చైర్మన్ కి శే లు. గంట గోపాల్ రెడ్డి ఆశయాలు ముందుకు తీసుకు పోవడం తమ లక్ష్యంగా కమిటీ సభ్యులు పేర్కొన్నారు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కమిటీ సభ్యులు పేర్కొన్నారు ిశ్రీమాతా అరవింద జీవిత చరిత్ర:శ్రీ అరబిందో కలకత్తాలో 1872 ఆగస్టు 15న జన్మించారు ఆయన ఇంగ్లాండ్లో విద్య అభ్యసించారు ఐ సి ఎస్ పూర్తి చేశారు ఆయన మహాకవి భారత జాతీయ వాదా ప్రవక్త బహుభాషా బారంగతుడు భారతదేశ విచ్చేసి బరోడా ఆస్తానంలో వివిధ అధ్యాపన పదవులు నిర్వహించి ఆపై జాతి యుద్ధంలో పూర్ణ స్వరాజ్యాన్ని ప్రతిపాదించి దేశం యావత్తును చైతన్య వంశం చేసిన మహానేత తిమ్మట భగవంతుని ఆదేశంతో పాండిచ్చేరి తమతపు భూమిగా మహోన్నత లక్ష్యంగా 40 సంవత్సరాల సాధన చేసిన మహాయోగి ఆయన నివసించిన ప్రదేశం నేడు అరవింద ఆశ్రమంగా పిలవబడుతుంది ఆయన ప్రతిపాదించిన ఆచరణీయం చేసిన యోగాన్ని (పూర్ణ యోగం) అంటారు.ఆయన ఈ పృద్వికి ఈ భూమిపై జీవులకి మహోన్నత భవిష్యత్తు ఉన్నదని ఈ జీవ పరిణామం ఈ మనిషి తోనే ఈ మనసుతోను ఆగడానికి దీని గమనం నాశనం వైపుకు కాదని దివ్య మానవుడిగా రూపాంతరం చెందుతాడని దర్శించారు దానినే ప్రబోధించారు దానికి తగిన భూమిని సంసిద్ధపరిచి కనివిని ఎరుగని ఒక వినూత్న యోగ మార్గాన్ని నేటి జనావళి ముందు ఉంచారు దీనివంత వివరిస్తు ఎన్నెన్నో రచనలు చేశారు ఇవన్నీ ఆశ్రమంలోనూ సొసైటీకి చెందిన వివిధ శాఖలలో లభ్యమవుతున్నాయి శ్రీ అరబిందో 1950 డిసెంబర్ 5న తమ దేహాన్ని త్యాజించారు ఆశ్రమ ప్రాంగణంలో ఆయన సమాధిని దర్శించుకోవచ్చు శ్రీమాతను దివ్య మాత గా పిలుస్తూ ఆమెను పరమాత్ముని శక్తి చైతన్యంగా అభివృద్ధినిచారు శ్రీ అరబిందో నేను జన్మంతా ఫ్రాన్స్ దేశస్థులని కానీ అత్యంత భారతీయ వనితను అని సగర్వంగా పలికారు. శ్రీ మాత ఆమెకి పుడమి అంటే ప్రీతి భారత దేశంలో ప్రాచిన ఆధ్యాత్మికత అంటే అవ్యజ ప్రేమ వసుదైక కుటుంబకం సర్వం బ్రహ్మమయం అన్న భారతీయ వాణి ఆమెలో మలవించకు పోయింది పృథ్వి లో నీ సంవేదన చేతన ఆకాంక్షలు ఆమెలో మమేక మయ్యాయి శ్రీ అరబిందో దర్శించిన భూమిపై దివ్య జీవనం మానవుడు దివ్య మానవుడిగా పరిమళించడం అన్న సత్యాన్ని ది రూపాన్ని ఇచ్చి శ్రీ అరవింద శ్రమాన్ని మానవ స్వభావాన్ని తీర్చిదిద్దే ఒక ప్రయోగ కాలగా మరిచారు శ్రీమాతా విద్యార్థికి సమగ్ర విద్యను అందించే శ్రీ అరబిందో అంతర్జాతీయ విద్య కేంద్రాన్ని 1952 శ్రీ మాత అరవింద్ ల ఆదర్శాలను ప్రపంచానికి తేలు చెప్పేందుకు శ్రీ అరవింద సొసైటీ 1960 నీ స్థాపించారు సర్వ మానవ సమైక్య జీవనం అన్న శ్రీ అరవిందుని ఆకాంక్షను పరిపూర్ణిస్తూ నగరాన్ని 1968 శ్రీకారం చుట్టాలు అది నేడు రూపుదిద్దుకుంటుంది ఆమె ప్యాలెస్ లో జన్మించారు బాల్యం నుండి ఎంతో ప్రతిభవంతగా ఎన్నో అత్యధిక లక్ష్యాలను కలిగి ఉండేవారు ఆమె చిత్రకారుడి టెన్నిస్ క్రీడాకారుని సంగీతగ్నిరాగాలు కూడా ఆమె సంఖ్యగా సాధక భక్త జనావళికి భౌతిక ఆధ్యాత్మిక జీవితంలో శక్తిని ప్రసాదించే ఆరాధ్య దైవం. వారి అస్థికలను గడ్డిపల్లిలోని ధ్యాన మందిరంలో ప్రతిష్టించి ఏటా జాతర నిర్వహిస్తారు







# సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం

## లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**కోదాడ ఏప్రిల్ 1(నవభూమి ప్రతినిధి)** సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం అని పలువురు కాంగ్రెస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగే చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 34, 35 వార్డుల్లో డీలర్ షాప్ నెంబర్ 9 డీలర్ ఎర్ర లక్ష్మి రేషన్ దుకాణంలో ప్రతిష్టాత్మక సన్న బియ్యం పథకం టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి లు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉగాది, రంజాన్ పండుగల తర్వాత సన్న బియ్యం పండుగ జరుగుతుందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం పథకం దేశంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, షేక్ బషీర్, కందుల కోటేశ్వరరావు,వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, చింత బాబు మాదిగ, గుండె పొంగు రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, ఎర్ర వంశీ, ఏర్ర నాగభూషణరావు, అంజని పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

## మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు

**కోదాడ ఏప్రిల్1(నవభూమి ప్రతినిధి)** పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందనీ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రేషన్ డీలర్లు ముత్తవరపు వెంకటేశ్వర్లు,నర్రా సత్యవతి, బాలేబోయిన సతీష్ రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. పేదలకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు మురళి,రవి,రామారావు, గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## అల్పాహార వితరణ,అన్నదాన కార్యక్రమాలకు

# కేంద్రంగా మారిన డైమండ్ బేకరీ

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 1:–** మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ వద్ద డైమండ్ బేకరీ స్వీట్ హౌస్ ప్రాంగణం అల్పాహార వితరణ, అన్నదాన కార్యక్రమాలకు కేరాఫ్ గా మారింది. డైమండ్స్ బేకరీ స్వీట్ హౌస్ సంస్థల అధినేత, హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, లయన్ మాశెట్టి శ్రీనివాస్ నిత్యం సేవా కార్యక్రమాలతో నేడు పరిచయం అవసరం లేని సామాజికవేత్తగా ఇంటి పేరుయే డైమండ్ శ్రీనివాస్ గా మారిందన్న విషయం పాఠకులకు తెలిసిందే. ఆపదలో ఉన్నవారికి పేదలకు తన వంతు చేయూతనందించేందుకు నిరంతరం ముందుంటారు. రెండు సంవత్సరాల పాటు విజయవంతంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రతిరోజు ఉచితంగా అల్పాహార వితరణ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ద్వారా శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలలో పెళ్లిరోజు, పుట్టినరోజు, వేడుకలు తదితర కార్యక్రమాలు నిర్వహించేవారు. తాము ఖర్చు చేయబోయే డబ్బులు కొంత భాగం పేదలకు అల్పాహార వితరణ తన చేసేందుకు దాతృత్వం వహించాలని డిమాండ్ శ్రీనివాస్ చేసిన సంకల్పం సంపూర్ణంగా రెండు సంవత్సరాల పాటు నిరంతరం కొనసాగించి పలువురి ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో డైమండ్ బేకరీ స్వీట హౌస్ వద్దనే పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా పలువురు నేరుగా డైమండ్ శ్రీనివాస్ ను సంప్రదించి అల్పాహార వితరణ అన్నదాన కార్యక్రమాలు తమరి ద్వారా నిర్వహించాలని కోరుతుండడంతో స్వయంగా డైమండ్ శ్రీనివాస్ సేవా కార్యక్రమాలకు నడుం బిగించి అన్ని సౌకర్యాలతో అన్నదాన కార్యక్రమాలు అల్పాహార వితరణ విస్తృతంగా చేపడుతున్నారు. బేకరీ వద్ద నిర్వహించే శుభ కార్యక్రమాలకు తాను బేకరీ వద్దనే ఉచితంగా కేకు కట్ చేయించి దాతృత్వం వహించే వారికి సన్మానించి మరి కొంతమంది సేవా కార్యక్రమం లో పాలు పంచుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులు మిన్న అనే ఆచరణను అమలు చేస్తూ. దాతలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయాలని డైమండ్ శ్రీనివాస్ కోరారు.మైలవరపు అన్నపూర్ణమ్మ ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా కుమారులు కోడళ్ళు





మైలవరపురవిమోహన్, అరుణ దంపతులు, మైలవరపు అనూప్ కుమార్ సరిత దంపతులు, మైలవరపు సాయికుమార్ ల దాతృత్వంతో గట్టు వెంకటేశ్వర్లు తరపున లయన్స్ క్లబ్ వనిత డైమండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ నేతృత్వంలో సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వనిత డైమండ్ ప్రెసిడెంట్ మాశెట్టి గీత డైమండ్, స్వప్న, మధు, మంగతాయి, మిట్టపల్లి విజయ భాస్కర రావు,గట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు గంటా గోపాల్ రెడ్డి




**గరిడేపల్లి నవభూమి** శ్రీ గంట అనంతరెడ్డి. వెంకట నర్సమ్మ పుణ్య దంపతులకు 14/02/1932 న గడ్డిపల్లి గ్రామంలో జన్మించారు 2) 1952లో బి ఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీలో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు 3) 1952 నుండి 1958 వరకు వ్యవసాయ విస్తరణ అధికారిగా అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలను అందించినందుకు హైదరాబాద్ ప్రభుత్వం మెరిట్ సర్టిఫికెట్ నగదు పురస్కారాలతో సత్కరించి ది 4) 1958 నుండి 1960 వరకు అమెరికాలో పట్ట పొందారు 5) 1960 నుండి 1964 వరకు చేసి డాక్టర్ గంటగోపాల్ రెడ్డి గా ప్రఖ్యాతిగాంచారు 6) 1964 నుండి 1969 వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిఫిక్ ప్రొఫెసర్గా అసోసిమేట్ ప్రొఫెసర్ గా సేవలు అందించి అందరి ప్రశంసలు పొందారు 1969 అంత్యంలో శ్రీమాతా అరవిందుల సన్నిధిలో తన జీవితామంతా గడపాలనుకొని పాండిచ్చేరికి వెళ్లి శ్రీమాతను కలిశారు అప్పుడు శ్రీమాతా అని ఆశీర్వదించారు పక్కనే నాగార్జునసాగర్ ఎడమ కాలువ పారుతున్న కూడా గడ్డిపల్లి పరసనల్ గ్రామాలన్ని కరువుతో అల్లాడిపోతున్నాయి దాన్ని చూసి చలించిపోయిన గోపాల్ రెడ్డి వారి చిన్నాన్న అనంతరెడ్డి సహకారంతో ఏడు గ్రామాల ప్రజలను ఐక్యం చేసి వారి సహకారంతో మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ను నిర్మించి సుమారు 700 ఎకరాల భూమిని సస్యశ్యామలం చేసి అపర భగీరధుడిగా ఖ్యాతి గడించారు 1973లో శ్రీ అరబిందో గ్రామీణ అభివృద్ధి సంస్థ ను స్థాపించి పట్టు పరిశ్రమ కోళ్ల పెంపకం వంటి ఎన్నో వ్యవసాయ అనుబంధ విద్యాలలో కొన్ని వేల మందికి శిక్షణను ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు 1985 లో గడ్డిపల్లిలో



శ్రీ అరవింద్ స్థాపించి ఎన్నో లంబాడి తండాల ప్రజలను అందులో భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి కృషి చేశారు అంతేకాక దేశవ్యాప్తంగా ఎందరో రైతులు నుండి ఎంతో లబ్ధి పొందాడు ఇప్పటికీ పొందుతున్నారు 1971లో శ్రీమాతా అరవిందుల ధ్యాన కేంద్రాన్ని స్థాపించి ఇప్పటికీ జాతరను నిర్వహిస్తూ ప్రజల్లో భక్తిని నింపుతున్నారు. విద్యాసంస్థలను స్థాపించి ఈ ప్రాంతపు ప్రజల సర్వోతో ముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారు చివరి మాట:పైన చెప్పిన వన్ని మచ్చుకి కొన్ని మాత్రమే కానీ ఇంకా ఎన్నో సేవలు ప్రజలకు అందించి వారి హృదయాల్లో జీవించడానికి ది 14/04/2018 నా మహా సమాధి పొందారు ఓం నమో శ్రీ అరవిందయ నమః

# ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 01** రాబోవు మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు కచ్చితంగా స్థానం కల్పించాలని జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కోరారు. పురపాలక కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే బిసి లలో అత్యధికంగా ఉన్న ముదిరాజులకు రాజకీయంగా ఆర్థికంగా బలవంతం చేయాల్సిన ఆవక్షత ఎంతో ఉందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా బీసీ డీలో ఉన్న ముదిరాజులను బిసి మార్చి 10% రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. దీనికి అనుగుణంగా ముదిరాజులంతా చైతన్యవంతమై ఐక్యత చాటి మన సత్తాను చాటాలని ఆయన కోరారు.

# భక్తి ధర్మానిష్టలు పాటించినారే నిజమైన ఆత్మ జ్ఞానం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 01** ఆత్మజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న స్వామి శ్రీ శ్రీశ్రీ అభినవ శంకరానంద స్వాములవారు భక్తి , ధర్మనిష్ఠలు పాటించిన ప్రతి మానవుడికి ఆత్మజ్ఞానం పొందుతారని శ్రీ శ్రీ శ్రీ అభినవ శంకరనంద స్వాములవారు తెలిపారు. పురపాలక కేంద్రంలో నీ మార్కండేయ స్వామి దేవాలయ ఆవరణలో గల ఆధ్యాత్మిక భక్త సమాజం, యతి కుటీరం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఆత్మజ్ఞాన సదస్సు మంగళవారం ప్రారంభమైంది ఈ సందర్భంగా. తత్వవేదం భక్తి మార్గాలపై స్వాములవారు భక్తులకు ప్రవచనాలు తెలిపారు. అనంతరం ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ఆధ్యాత్మిక భక్త సమాజం అధ్యక్షుడు భారత పురుషోత్తం, గౌరవ అధ్యక్షుడు కటికం తుకారం, ఉపాధ్యక్షులు చక్రాల నరసింహా, ప్రధాన కార్యదర్శి నోముల అశోక్, సహాయ కార్యదర్శి సుంకి వెంకటేశం, కోశాధికారి పుప్పాల నాగేశ్వర్, సభ్యులు సీతారాములు, గంజిబాలయ్య, కడివేరు ఎల్లప్ప ,సీత యాదగిరి, చిట్టిపోలు గోవర్ధన్, ఎలగందుల రవీందర్, భువనగిరి యాదగిరి, రుద్ర వెంకటయ్య, కొంకవీరేశం, బొమ్మ పాండు, భోగ నరసింహా, ఎలగందుల నరసింహా, సిరిమల్లె వెంకటేష్, ఆడెపు భవనారుషి తదితరులు ఉన్నారు.






# ప్రతి పేదవాడికి సన్నబియ్యం పథకం ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు



**పెన్‌పహాడ్, ప్రతినిధి ఏప్రిల్1(నవభూమి)** సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో లో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇప్పటివరకు శ్రీమంతులే తినే సన్నబియ్యం ఇకపై ప్రతి పేద కుటుంబానికి అందుబాటులోకి వస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పోషక విలువలతో కూడిన సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది" అని తెలిపారు. 1957లోనే కాంగ్రెస్ రేషన్ కార్డు దుకాణాలను ప్రారంభించిందని, అనంతరం ఎన్టీఆర్ ప్రభుత్వం రూ. 2కే కిలో బియ్యం పథకాన్ని తెచ్చిందని గుర్తుచేశారు. "పేదలకు తక్కువ ధరకే బియ్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఎన్టీఆర్ హయాంలో కూడా కొనసాగింది. ఇప్పుడు, తెలంగాణ ప్రజలకు మళ్లీ నాణ్యమైన బియ్యం అందించే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంది" అని ఆయన వివరించారు.

# ఫ్యాషన్ బోటిక్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 1:-** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో అపార్ట్మెంట్ లోని లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం షాపు తెరిచేందుకు నిర్వాహకులు పోలిశెట్టి సక్కుబాయి రాగా లోపలి నుంచి పొగలు వస్తుండటం చూసి షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్ళు చల్లి మంటలను ఆర్పారు. షాపులో మగ్గం వేసేందుకు ఎక్కువగా నిలవవున్న చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు పూర్తిగా, అదేవిధంగా అందులో జీరాక్స్ మిషన్, లామినేషన్ మిషన్లు కాలి పనికిరాకుండాపోయాయి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహకురాలు సక్కుబాయి తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వారు వచ్చే లోగా మంటలను ఆర్పారు.






# ఎంఎల్సీగా గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీదే ఘనత

## ఎంఎల్సి శంకర్ నాయక్





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 1:-**రాష్ట చరిత్రలో ఒక గిరిజనుడికి ఎంఎల్సిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంఎల్ఏ కోటలో ఎంఎల్సిగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, జంకుతండ గ్రామపంచాయతీ వాసుల ఆద్వర్యంలో పూలదండ, శాలువా, బోకెలతో ఘనంగా సన్మానించారు. సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు వుంటుందని చెప్పారు. ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ,తిరుపతినాయక్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శంకర్ నాయక్ మరిన్ని పదవులు పొందాలని కోరారు. రాష్ట మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు గణేష్, మక్ల నాయక్, శంకర్ నాయక్, మాంగ్యనాయక్, మోతీలాల్, నెహ్రూ, పకీర, నగేష్, అఖిల్, నరేందర్, తులిసిరాం, లచ్చిరాం, నగేష్, దివాకర్, పవన్, చిన్న, మహేందర్,హుస్సేన్, పవన్, రాంబాబు పాల్గొన్నారు.

# యువత సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం : డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు, నవభూమి :** యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో అశ్వసేన యూత్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ మరెందరికో మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీవనపల్లి సైదులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

